# RAF SECTOR

## NEWS CLIP

08/03/19

TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING

**Namaste Telengana (TS.)**

# జవాన్ల కుటుంబాల సంరక్షణకు ప్రాధాన్యత



జవహర్‌నగర్‌లోని ఆర్ఏఎఫ్ 99 బెటాలియన్‌లో ఫ్యామిలీ క్వార్టర్స్‌ను ప్రారంభిస్తున్న సీఆర్‌పీఎఫ్ సౌత్ సెక్టార్ ఐజీపీ, జీహెచ్‌పీ రాజు, తదితరులు

**జవహర్‌నగర్‌లో నిర్మించిన క్వార్టర్స్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించిన కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్**

జవహర్‌నగర్ : దేశ అంతర్గత, సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న జవానులు, వారి కుటుంబ సభ్యుల నివాసాలకు నూతనంగా ఫ్యామిలీ క్వార్టర్స్ నిర్మించి అందుబాటులోకి తేవడం ఎంతో సతోషంగా ఉందని కేంద్ర హోం శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. బుధవారం జవహర్‌నగర్‌లోని ఆర్ఏఎఫ్ 99 బెటాలియన్‌లో నిర్మించిన 219 ఫ్యామిలీ క్వార్టర్స్‌ను ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించి జవానులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం 99 బెటాలియన్‌లో నిర్మించిన 219 ఫ్యామిలీ క్వార్టర్స్‌ను సీఆర్‌పీఎఫ్ సౌత్ సెక్టార్ ఐజీపీ, జీహెచ్‌పీ రాజు ఐపీఎస్, డీఐజీ, జీసీ రంగారెడ్డి ఎం. రఘురాం, 99 బెటాలియన్ కమాండెంట్ వీజే సుందరంలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జీహెచ్‌పీ రాజు ఐపీఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అంతర్గత భద్రత, సమస్యాత్మక ప్రాంతాలైనా చార్మినార్, పాత బస్తీలో కట్టు దిట్టమైన భద్రను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత పరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ పూర్తి సహకారాన్ని అందిస్తున్నారని హోంమంత్రికి వివరించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో క్వార్టర్స్ నిర్మించడం సంతోషంగా ఉందని జవానుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

Shakshi (TS.)

# జవాన్ల కుటుంబ రక్షణే ప్రభుత్వ ధ్యేయం



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

జవహర్‌నగర్: దేశ రక్షణ కోసం పోరాడుతున్న జవాన్ల కుటుంబ రక్షణే ప్రభుత్వ ధ్యేయమని కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. బుధవారం జవహర్‌నగర్‌లోని సీఆర్‌పీఎఫ్ క్యాంపస్‌లో ఆర్‌పీఎఫ్ 99 బెటాలియన్‌లో నిర్మించిన 219 ఫ్యామిలీ క్వార్టర్స్‌ను ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన ప్రారంభోత్సవం చేశారు. అనంతరం సీఆర్‌పీఎఫ్ సౌత్ సెక్టార్ ఐజీపీ జీహెచ్‌పీ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని అంతర్గత భద్రత, ఆదిలాబాద్ లాంటి ప్రాంతాలలో ఆదివాసీల సమస్యలు, హైదరాబాద్‌లోని పాతబస్తీలో కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సీఆర్‌పీఎఫ్‌కు పూర్తి సహాయసహకారాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ రంగారెడ్డి డీఐజీ రఘురాం, 99 బెటాలియన్ కమాండెంట్ పీకే సుందరం తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌పీఎఫ్ 99 బెటాలియన్‌లో నిర్మించిన క్వార్టర్స్ ఇవే

# Photos of Deployment/ Fam-Ex Of RAF










सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।